# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - I
# నమూనా ప్రశ్నాపత్రం - 2013 - 14
# పరిసరాల విజ్ఞానం

విద్యార్థి పేరు : ....................... తరగతి : 3వ

క్రమ సంఖ్య : ....................... మార్కులు : 50

| సామర్థ్యం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర-III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

---

## I. విషయావగాహన (20 మార్కులు)

1. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. 5 మార్కులు

అ) మీ కుటుంబంలో ఎవరెవరుంటారు? వారు ఏయే పనులు చేస్తారు?

ఆ) మీ చుట్టు పక్కల ఏయే మొక్కలు / చెట్లు ఉన్నాయి? అవి మీకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో రాయండి?

2. కింది వాటికి సమాధానాలు రాయండి.

అ) సింహం, ఏనుగుల ఆహారపు అలవాట్లలో గల భేదాలేవి? 2 మార్కులు

ఆ) ఏ ఏ మొక్కల / చెట్ల ఆకులను అలంకరణకు వాడతారో రాయండి. 3 మార్కులు

3. కింది ప్రశ్నలన్నింటికి సమాధానాలు రాయండి. (5x1=5 మార్కులు)

అ) ఆహారాన్ని ఎందుకు వండి తినాలి?

ఆ) కుటుంబ చరిత్ర దేని గురించి వివరిస్తుంది?

ఇ) గ్రామంలో వివిధ పనులు చేసే వాళ్లు లేకపోతే ఏమవుతుంది?

ఈ) ఆటలు ఎందుకు ఆడాలి?

ఉ) పెంపుడు జంతువులకు రెండు ఉదాహరణలు రాయండి.

4. జతపరచండి (5x½=2½ మార్కులు)

| | | |
|---|---|---|
| 1. రాలిన ఆకులు | ( ) | అ. బాడ్మింటన్ |
| 2. ఎడారి మొక్క | ( ) | ఆ. పాము |
| 3. జట్టు ఆట | ( ) | ఇ. కంపోస్టు గుంత |
| 4. వేయించడం | ( ) | ఈ. నాగజెముడు |
| 5. పాకే జంతువు | ( ) | ఉ. మిరపకాయ బజ్జీలు |

5. కింది ఖాళీలను పూరించండి. (5x½=2½ మార్కులు)

అ) వృత్తి అంటే ..........................................................................................

ఆ) దోమలు ............................ లో బాగా పెరుగుతాయి.

ఇ) వండకుండా తినే వాటికి ఉదా: ............................................................

ఈ)వలస పక్షులు ................................................ కొరకు వలస వెళతాయి.

ఉ) మీ ప్రాంతంలో పెరగని చెట్టు .........................................................

## II. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం (5 మార్కులు)

1. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (2x2½=5 మార్కులు)

అ) జంతు ప్రదర్శనశాలలో మీరొక కొత్త జంతువును చూశారు. దాని గురించి తెలుసుకొనుటకు ఆ జంతు సంరక్షకుడిని మీరు ఏ ఏ ప్రశ్నలు అడుగుతారు?

ఆ) వంట పాత్రలు లేని కాలంలో వివిధ రకాల ఆహార పదార్థాలను ఎలా వండి ఉంటారు? వండే పద్ధతులు ఏ విధంగా ఉండవచ్చు?

## III. ప్రయోగాలు - క్షేత్రపరిశీలనలు (5 మార్కులు)

1. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.

అ) ఆకులకు సంబంధించి మీ తరగతిలో నిర్వహించిన ప్రయోగము గురించి రాయండి.

ఆ) ఆహార పదార్థాలకు సంబంధించి మీరు నిర్వహించిన ప్రయోగంలో ఏఏ ఫలితాలు వచ్చాయో రాయండి.

## IV. బొమ్మలు గీయడం, పట నైపుణ్యాలు (5 మార్కులు)

1. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.

   అ) ఏదైనా ఒక జంతువు బొమ్మగీసి రంగులు వేయండి.

   ఆ) ఏదైనా ఒక వంట పాత్ర బొమ్మ గీయండి.

## IV. సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు (10 మార్కులు)

1. కింద ఇచ్చిన వాటికి సమాధానాలివ్వండి. (2x5=10 మార్కులు)

   అ) కింద ఇచ్చిన మొక్కలు, చెట్లను వర్గీకరించి పట్టికలో రాయండి.

   (అరటి, మల్లె, మందార, మామిడి, ద్రాక్ష, కనకాంబరాలు, ఆపిల్, గులాబి, పనస, బంతి.)

| పూల మొక్కలు | పండ్ల చెట్లు |
|---|---|
| | |

ఆ) పూజ వాళ్ల ఇంట్లో ఎవరెవరు ఏ పని చేస్తారో కింది పట్టికలో ఇవ్వడం జరిగింది.

| క్ర.సం | పేరు | చేసే పనులు |
|---|---|---|
| 1 | రామయ్య | గేదెలను పొలానికి తీసుకెళ్లడం, కుడితిపెట్టడం, గేదెలకు గడ్డివేయడం. |
| 2 | సరస్వతి | వంట, వంట చెరుకు తీసకురావడం, కూరగాయలు తీసుకురావడం. |
| 3 | చంద్రం | వ్యవసాయపు పనులు, సంత నుండి సరుకులు తేవడం, పాలు పితకడం, అమ్మడం |
| 4 | జానకి | వంట, గడ్డి కోసుకురావడం, వ్యవసాయపు పనులు. |
| 5 | శరత్ | బడికి వెళ్లడం, గేదెలకు గడ్డివేయడం, మొక్కలకు నీళ్లు పోయడం. |
| 6 | పూజ | బడికి వెళ్లడం, గేదెలకు గడ్డివేయడం, మొక్కలకు నీళ్లు పోయడం. |

పట్టిక ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. వ్యవసాయ పనులు ఎవరెవరు చేస్తారు?
2. ఒకే రకమైన పనులు ఎవరెవరు చేస్తారు?
3. వంట పని ఎవరెవరు చేస్తారు?
4. గేదెల పని ఎవరు చూస్తారు?
5. చంద్రం సంతకు వెళ్లి ఏం చేస్తాడు?

## VI. ప్రశంస - విలువలు (5 మార్కులు)

అ) మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి రెండు నినాదాలు రాయండి. 2 మార్కులు

ఆ) గణతంత్ర దినోత్సవం సందర్భాన మీ పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో మీరు నాయకుడిగా ఉన్న జట్టు కబడ్డీలో ఓడిపోయింది. మీ జట్టు సభ్యుల పట్ల, మీ ఎదుటి జట్టు పట్ల మీరెట్లా ప్రవర్తిస్తారు? **3** మార్కులు

***